నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం08
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఎన్డీఏ అధికారంలోకి వస్తే అమరావతే రాజధాని.. వేమిరెడ్డి

-ఉదయగిరి కి అమృత ఘడియలు ఆసన్నమయ్యాయి.. కాకర్ల సురేష్
-ధర్మరాజు వేమిరెడ్డి ఆపద్బాంధవుడు కాకర్ల ఇద్దరిని గెలిపించండి.. మాజీ ఎమ్మెల్యేలు కంభం మేకపాటి..!
-వైసిపి ప్రభుత్వం లో ఆడబిడ్డలకు అన్యాయం.. మేకపాటి శాంతకుమారి.
-టి. డి. పి. ర్యాలీ తో దద్దరిల్లిన దుత్తలూరు.





**దుత్తలూరు (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా దుత్తలూరు మండల కేంద్రంలో టిడిపి తలపెట్టిన ర్యాలీ దద్దరిల్లింది. దుత్తలూరు గ్రామంలోని కృష్ణ మందిరం నుండి దుత్తలూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. దుత్తలూరు మండల నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మేకపాటి శాంత కుమారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బూరి వెంగళరావులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చారు. పూల వర్షం కురిపించారు. గజమాలతో అతిథులను ఘనంగా సన్మానించారు. బ్యాండ్ మేళంతో స్వాగతం పలికారు.

అనంతరం దుత్తలూరు సెంటర్లో ప్రచార రథం పై నుండి నెల్లూరు జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం, కూటమి, వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజమహేంద్రవరం సభలో ప్రకటించిన విధంగా అమరావతి రాజధానిగా ఉంటుందన్నారు. రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ ప్రభుత్వం రావాలన్నారు. రాష్ట్రానికి దశ దిశ మార్చగలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ ను అధికారంలోనికి తీసుకొస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగాలు దొరుకుతాయని ఆయన పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని ఆదరించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీ అందించాలని అభ్యర్థించారు. ముందుగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి వేరే కారణాలు అవసరం లేదని మంచినీటి సమస్య ఒక్కటే చాలు అన్నారు. నిత్య అవసరమైన మంచి నీటిని అందించలేని ఈ ప్రభుత్వం ఈ నాయకులు మనకు అవసరం లేదన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 50 గడపలు ఉన్న ప్రతి గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అభ్యర్థులను చూసి మీరు ఓటు వేయాలని ప్రార్థించారు. అమృత ఘడియలు ఆసన్నమయ్యాయని మంచి కాలం ముందుంది అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్ల సైకిల్ కి వేసి అత్యధిక మెజార్టీ అందించాలని ప్రార్థించారు. అంతకుమునపు మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి లు మాట్లాడుతూ ధర్మరాజు లాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటే ఉదయగిరి అగ్రగామిగా నిలుస్తుంది అన్నారు. నిత్యం కేసులతో కోర్టుల చుట్టూ తిరిగే విజయసాయిరెడ్డి కావాలో పెద్దన్నలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావాలో మీరే తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రజా సేవకుడైన కాకర్ల సురేష్ ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని వారి ఇంట ఆపద్బాంధవుడు అయ్యాడని, పేదవారి కడుపు నింపి అన్నదాత అయ్యారన్నారు. ప్రజారోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా 29 వేల మందిని పరీక్షించి ఎంతోమంది ప్రాణాలను కాపాడి, ఉదయగిరి మెట్ట ప్రాంతంలో వైద్య సేవలు అందించిన మన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. బ్యాలెట్ పై రెండో నెంబర్ గుర్తుపై ఉన్న సైకిల్ గుర్తుకు రెండు ఓట్లను వేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి కాకర్ల సురేష్ గారికి మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు. మొదటగా మాట్లాడిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మేకపాటి శాంత కుమారిలు మాట్లాడుతూ. ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిపారు. మద్యపాన నిషేధం అని తెలిపి కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ ఎంతోమంది ఆడబిడ్డల పసుపు కుంకాలు తీసిన వైసీపీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలన్నారు. ప్రజా సేవకులైన వేమరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు వేనాటి సతీష్ రెడ్డి మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం చీకుర్తి రవీంద్రబాబు రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి కంభం అనసూయమ్మ ఉండేలా గురవారెడ్డి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి చేజర్ల భాస్కర్ రెడ్డి చేజర్ల మల్లికార్జున బిజెపి అధ్యక్షులు హరి గోపాల్ జనసేన అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్నకుమార్ తెలుగుదేశం జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు(రిటైర్డ్ డిజిపి) దీపక్ మిశ్రా



**నెల్లూరు క్రైం (మేజర్‌న్యూస్)**జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ అధికారులు పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ (రిటైర్డ్ డిజిపి) దీపక్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఎన్నికలకు చేస్తున్న ఏర్పాట్లు ,భద్రతపరమైన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ హాఫీజ్ జిల్లా లో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ స్టేషన్లు, లొకేషనలు, రూట్ మొబైల్స్, చెక్పోస్టుల వివరాలు, రూట్ మార్చ్, పల్లె నిద్ర తదితర భద్రతపరంగా తీసుకుంటున్న భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలపై పిపిటి ద్వారా క్లుప్తంగా వివరించారు. ఎన్నికలు విస్పక్ష పాతంగా, పారదర్శకంగా , సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈవిఎం లు తీసుకెళ్లే వాహ నాలకు, రూట్ మొబైల్స్ వాహనాలకు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టులు వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిం చాలని ఆదేశించారు. అదేవిధంగా అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిసి రూల్స్ ను అనుసరించి ఎన్నికలు శాంతియు తంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకున్న వారిని పంపించాలన్నారు. గుంపులు గుంపులుగా ఏర్పడకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ జరుగుతున్న విధానాన్ని కంట్రోల్ రూట్ నుండి అప్రమత్తంగా పరిశీలించాలన్నారు. భద్రతపరంగా తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఎస్పీ ఆరిఫ్ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్కు వివరించారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందన్నారు. సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి తో పాటు జిల్లా పోలీస్ అబ్జర్వర్ అశోక్ దూదే, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విద్యాదీవెన, ఆసరా, చేయూత, ఇన్ ఫుట్ సబ్సిడీ, ఈబీసీ నేస్తం పథకాల నగదును అడ్డుకున్న చంద్రబాబు

- ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల
- 32, 33, 34, 35 డివిజన్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల రోడ్ షో



**నెల్లూరు రూరల్ (మేజర్‌న్యూస్)** పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి వివక్షత లేకుండా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నగదును అడ్డుకున్న ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 32, 33, 34, 35 డివిజన్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి పేద ఇంటి మహిళల సోదరీమణుల ఖాతాల్లోకి నేడు జమ కావాల్సిన డబ్బులను అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గత రెండు నెలలుగా పింఛను ఇంటికి అందక ముసలివారు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారో.. .ఎంతమంది అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారో మనందరి కళ్ళముందే కనిపిస్తుందని అందుకు కారణం నారా చంద్రబాబు నాయుడు కోర్టులో కేసులు వేసి ముసలవారి కన్నీటికి కారకులు అయ్యారని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. వాలంటీర్లు పింఛను ఆరు గంటలకే అందిస్తే జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని, మహిళ ఖాతాల్లోకి నగదు జమైతే వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుందన్న దుర్మార్గపు ఆలోచనతో నారా చంద్రబాబు నాయుడు నగదు జమ కాకుండా కోర్టులో కేసులు వేసి, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి అడ్డుకున్నారని రూరల్

మిగతా 2లో

# నెల్లూరు నియోజకవర్గం

## తెలుగుదేశం పార్టీ వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

## - మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**మర్రిపాడు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మాజీ మంత్రి మరియు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మర్రిపాడు మండలంలోని రామానాయుడు పల్లి నందవరం పొంగూరు కంద్రిక భీమవరం డి సి పల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలనిప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం రాక్షస పాలనలో కొనసాగిందని గుర్తు చేశారు. అందుకు సంబంధించి ప్రజలు ఆలోచించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలో మర్రిపాడు మండలానికి సంబంధించి ప్రత్యేకంగా ప్రజలు ఆలోచించాలన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎంత చేశానో గత పదివేలుగా మేకపాటి కుటుంబీకులు ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి తప్పకుండా సోమశిల జలాలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తొలితిగా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు శంకుస్థాపన చేసింది తానేనని ప్రజలకు వివరించారు. ప్రస్తుతం ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందన్నారు. తాను శాసనసభ్యులుగా గెలుపొంది మీ ముందుకు వస్తే తప్పకుండా మిగిలిన పనులు పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ మర్రిపాడు మాజీ ఎంపీపీ పుట్టం బ్రహ్మానందరెడ్డి మాజీ ఎంపీపీ కటారి రమణయ్య మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు కొప్పోలు వెంకటేశ్వర్లు నాయుడు గోవిందయ్య నాయుడు తలచేరు సుబ్బరాయుడు పాలెం పోలయ్య గుర్రం నాగేశ్వరరావు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యాదీవెన, ఆసరా, చేయూత, ఇన్ పుట్ సబ్సిడీ, ఈబీసీ నేస్తం పథకాల నగదును అడ్డుకున్న చంద్రబాబు

ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నేడు మహిళా సోదరీమణుల అకౌంట్లలో జమ కావాల్సిన విద్యా దీవెన, చేయూత, ఆసరా, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఈబీసీ నేస్తం వంటి సంక్షేమ పథకాల డబ్బులను వారి అకౌంట్లో పడకుండా చంద్రబాబు నాయుడు ఆపివేయడం జరిగిందని అందువల్లే ఆ నగదు ఆగిపోయిందని ఈ విషయాలు అన్నిటిని ప్రజలు ఒక్కసారి ఆలోచించి రానున్న ఎన్నికల్లో మన ఓటుతో దుర్మార్గపు ఆలోచనలతో ప్రజలకు సంకటం మారిన చంద్రబాబును శాశ్వతంగా ఇంటికి సాగనంపాలని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎటువంటి లంచాలు తావు లేకుండా నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి జమ అవుతున్న సంక్షేమ పథకాలు డబ్బులు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగాలంటే, అభివృద్ధి పరుగులు పెట్టాలంటే తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ 32, 33, 34, 35వ డివిజన్లో కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, ఇన్చార్జులు బెజవాడ మేఘనాథ్ సింగ్ అలగర ప్రభాకర్, కార్పొరేటర్ షేక్ ఫమీదా, షేక్ రియాజ్, కార్పొరేటర్ యాకసిరి వాసంతి, యాకసిరి శరత్ చంద్ర తదితరుల తోపాటుగా పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైవి రామిరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, ఉదయగిరి నరసింహులు గౌడ్, పాల్గొన్నారు.

## 14వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం-ఎండి.ఖలీల్అహ్మద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 14వ డివిజన్ ఏ.సి.నగర్, బాలాజీనగర్, పద్మావతి నగర్, శ్రీనగర్, అలాగే 54 డివిజన్ లక్ష్మీపార్వతి నగర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, షేక్ సఫియా బేగం, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## జగన్ అంటే నమ్మకం: ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**: అమలుకాని హామీల కూటమికి సరైన బుద్ధి చెప్పండి**

**: ముస్లీంలు వైఎస్సార్సీపీ వెంటే ఉండాలి**

**:తరుణవాయి, జెండాదిబ్బ, అరవపాళెం, మక్తాపురంలో ఎన్నికల ప్రచారం**



**సంగం, మేజర్ న్యూస్** దేశంలోనే చెప్పిన మాట ఇచ్చిన హామిని నెరవేర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, జగన్ అంటేనే నమ్మకం అని ప్రజలంతా నమ్ముతున్నారని, అలాంటి నమ్మకాన్ని రాన్నున ఐదేళ్లలో కూడా కొనసాగేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మంగళవారం సంగం మండలం తరుణవాయి, జెండాదిబ్బ, అరవపాశం, మక్తాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న మెనిఫెస్టోను సిద్ధం చేశారని, తమ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిదని అన్నారు. ప్రతి ఓటరు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్సీపీ పాలన పోల్చి చూడాలన్నారు. చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ వంటి వాటి అమల్లో విఫలమై ఇప్పుడు సరికొత్తగా వధకాలను రూపొందించి తీసుకొస్తున్నారని, వీటిని ప్రజలు నమ్మే పరిస్థితి మాత్రం కనిపించడం లేదని అన్నారు. ఇంటింటికి మేలు చేసిన వైఎస్సార్సీపీని ఆదరించి గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## పెద్దమ్మ ఎలా ఉన్నావ్... జగన్ పుణ్యాన బాగున్నా



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** వైసిపి ప్రచారంలో పలువురు వృద్ధులు నాయకుల పలకరింపుతో భావోద్వేగానికి గురై తమ కష్టాలను ఏ కరువు పెట్టారు. అనంతసాగర మండలం కొత్తపల్లి కాలనీ, వడ్డీ పాలెం, కాకూరి వారి పల్లి తదితర గ్రామాలలో జడ్పిటిసి సభ్యులు మరియు పార్టీ కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులను, ఓటర్లను రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా వృద్ధులను ఎలా ఉన్నారు అని పలకరించే నేపథ్యంలో జగన్ పుణ్యాన బాగుండే వారిని అని ఆర్తితో సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కాకూరి సునీత, చిలక కృష్ణారెడ్డి, రాపూరు సుందర్ రామిరెడ్డి, కాకూరి నరసింహారెడ్డి, సురా నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇర్లపాడు నుంచి వైసీపీలో చేరిక



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలసచివాలయల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, కన్వీనర్ సుబ్బిరెడ్డి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఇర్లపాడు గ్రామం నుంచి 30కుటుంబాలు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి టీడీపీ నుంచి వైసిపీలో చేరామన్నారు. ఈ సందర్భంగా ఇర్లపాడు గ్రామస్తులకు పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా ఆహ్వానించారు.

# టీడిపి గెలుపుతోన్నె పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు.



**మా నాన్న ను గెలిపించండి**

**ఉదయగిరి ప్రజలకు అండగా ఉంటాం.**

**కాకర్లసురేష్ తనయుడు కాకర్ల సంహేత్**

**జలదంకి,మేజర్ న్యూస్ :-** తెలుగు దేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేద ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు రూపొందించారు అన్ని ఉదయగిరి నియోజక వర్గ టిడిపి,జనసేన,బిజేపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల.సంహేత్ తెలిపారు.జలదంకి మండలంలోని చోడవరం గ్రామంలో మండల టిడిపి పార్టీ ఆద్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ఇంటింటా తిరిగి తెలుగు దేశం పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.మా నాన్న కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అన్ని కోరారు.మీరు వేసే ఓటు ఉదయగిరి నియోజక వర్గ అభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు.నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి మంచి సేవా భావం కలిగిన వ్యక్తి అన్ని ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాజుల.శివరామయ్య,మందపల్లి మదన్,మర్రి రామారావు,గడ్డం రమణారెడ్డి, సూరే.శ్రీనివాసులు రెడ్డి ,గువ్వల వెంకట రామిరెడ్డి,మర్రి మనోహర్,జనసేన నాయకులు ఇమ్రాన్,రఫీ,టీడిపి,జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## కోవూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** సార్వత్రిక ఎన్నికలలో కోవూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కోవూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కట్టుబడిపాలెం, రామచంద్రాపురం, నగర పంచాయతీ పరిధిలోని పెద్దూరులో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన మేనిఫెస్టోను ఆత్మీయ సమావేశంలో ప్రజలకు వివరించారు. గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా త్రాగునీరు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ తగ్గలేదు అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతనం కింద 400 రూపాయలు వచ్చేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే త్రాగునీటి సమస్యలు తీర్చడమే కాకుండా కట్టుబడిపాలెం లో



దేవాలయం నిర్మాణం చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమని ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి అన్నారు. రెండు పార్టీల దగ్గర డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్, చాంద్ బాషా, ఖాదర్ మస్తాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టిడిపిని ఆశీర్వదించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** సార్వత్రిక ఎన్నికలలో ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి అని మినగల్లు టిడిపి నాయకులు బోర్రు రాము అన్నారు. మంగళవారం మంగళవారంలోని మినగల్లు గ్రామంలో ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికార వైసీపీ పార్టీ ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసిన మోసాలన్నీ ఒక్కొక్కటిగా వివరిస్తూ రాబోవు రోజుల్లో ఉమ్మడి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలతో పాటు, కార్పొరేషన్ తో పాటు చేపట్టబోయే పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### వ్యాధులపై అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్:–** నగర పంచాయతీ పరిధిలోని వవ్వేరు పీహెచ్సీలో వ్యాధులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఆశాడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారిని ఇ. హుస్సేన్ మ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఎన్ వి బి డి సి పి గురించి, అలాగే రాబోవు వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి ఆశాలకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. . కార్యక్రమంలో యూపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్, హెచ్ వి పద్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైయస్సార్సీపి ఎన్నికల ప్రచారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి ప్రదాత కోవూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అని ఆరో వార్డు వైసిపి కౌన్సిలర్ రెహమత్ పేర్కొన్నారు. వికలాంగులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పెద్ద అల్లభక్షు,కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, ఇర్షాద్ బేగం, మరియు మైనార్టి నాయకులు బాబు, పఠాన్ బషీర్,సద్దాం, జమీర్ మరియు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### అత్తమామల గెలుపు కోసం కోడలు ప్రచారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కోడలు ఐషితా రెడ్డి అలుపెరగని ప్రచారం చేస్తున్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 11, 14, 15 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు వాయుగుండ్ల సుధీర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. . అత్తమామలను గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేయవచ్చునని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే రవి, రాధాకృష్ణారెడ్డి, చెంబేటి పెంచల ప్రసాద్ ,చెంబెటి రమణమ్మ ఇమిడి శెట్టి సుబ్బారావు శ్రీనివాసులు, గాదం శెట్టి సురేష్ ,రామారావు, బాలయ్య, ఆలూరు శేష సాయి తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమ పాలన



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి సంక్షేమ పాలన అందిస్తారని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 6,7,8,9 వార్డులలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తో కలిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు నాయకులు బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళ హారతులు ఇచ్చి గుమ్మడికాయలు కొట్టారు. అడుగును పూల వర్షాలు కురిపించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఖాజా నగర్ లో ఎటువంటి సమస్యలు ఉన్న ఖాజా నగర్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మీ ముందు ఉండి మీ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అయిన తర్వాత మీ సమస్యలు తెలుసుకొని పరిష్కారిస్తానన్నారు. మీ సమస్యలు తెలుసుకునేందుకు మా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. మీరు మా ఇద్దరికీ అండగా నిలవాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సమర్ధవంతంగా నిర్వహించగలిగిన సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు అన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎన్డీఏలో ఉన్నారని అప్పుడు కూడా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు విమర్శలు పక్కన పెట్టాలన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మీరేం అనుభవించారు ఒకరు చెప్పాల్సిన పనిలేదని ఇక్కడున్న ముస్లిం మైనార్టీ సోదరి సోదరీమణులు చాలా చైతన్యవంతులని తెలిపారు. చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకి 1500 రూపాయలు నెలకు ఇవ్వబోతున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 15000 రూపాయలు చదివించుకోవడానికి సహాయం చేస్తారని తెలిపారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. వాలంటరీ వ్యవస్థ మళ్లీ కొనసాగిస్తామని, యువతీ యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 అందజేస్తామన్నారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత పెట్టబోతున్నారని నిరుద్యోగులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఇల్లు కట్టుకునే వారికి ఉచితంగా ఇసుక ఇస్తామన్నారు. ముస్లిం సోదరులకు దుల్హన్ పథకం, రంజాన్ తోఫా తిరిగి ప్రవేశ పెట్టబోతున్నారు. రాబోవు రోజుల్లో ఇంతకుముందు వైయస్సార్సీపి ప్రభుత్వం లో ఇల్లు లేని వారికి ఒక సెంటు భూమి ఇస్తున్నారని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద వాళ్ళకి రెండు సెంట్లు, రూరల్ అయితే మూడు సెంట్లు భూమి ఇవ్వబోతున్నామని ఎవరికైనా ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని రాజకీయం అంటే ఇసుక కొల్లగొట్టడం కాదన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ మున్సిపల్ చైర్ పర్సన్ మోహన్లా సుప్రజా మురళి తన వద్దకు వచ్చి టిడిపి కండువా కప్పుకున్న సుప్రజాను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి బలవంతంగా ప్రచారంలో తిప్పుకుంటున్నారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పుట్ట లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్ట రంగనాథం, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, వల్లూరు రాఘవరెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, గుత్తాశ్రీనివాసులు, తిరువాయి పాటి నందకుమార్, పర్వీన్, బచ్చా బాయ్, జూ గుంట పురుషోత్తం, జూగుంట కళ్యాణ్, షబ్బీర్, కాలేశా, దుగ్గిశెట్టి హరినాథ్, సొల్లేటి ప్రభాకర్, కడివేటి హరి రెడ్డి, వింజం రమేష్, సుమలత, కత్తి మహేష్, దశరథ్, బాలా కుమార్ , కొత్తపల్లి బాలకృష్ణ చెంబేటి పెంచల ప్రసాద్, వల్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తాం

**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)**ఇల్లు లేని ప్రతి పేదవారికి కాంగ్రెస్ పార్టీ ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలో శాంతినగర్, రాఘవరెడ్డి కాలనీలలో చతీష్గడ్ జడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు వసంతరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా సంవత్సరానికి లక్ష రూపాయలు నెలకు 8333 ఇస్తుందని తెలిపారు. అంతేకాక రైతు గురించి ఆలోచించేది ఒక కాంగ్రెస్ పార్టీని అని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రైతుల కోసం పది సంవత్సరాల కాలంలో ఎలాంటి న్యాయం జరగలేదు అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే అన్ని పథకాలను ఆమలు చేస్తుందన్నారు. అలాగే ఉపాధి కూలీ రోజుకు 400 రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర ఇస్తుందన్నారు . అంతేకాక రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేస్తుందన్నారు. పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు.కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. వృద్ధులకు వితంతువులకు నెలకు 4000 వికలాంగులకు 6000 పెన్షన్. కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలిపారు. 9 గ్యారెంటీ లతోపాటు కోవూరు నియోజకవర్గం లోని ప్రతి మండలానికి పరిశ్రమలు తీసుకొని వచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు త్రాగునీ సమస్య



ఎక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఆరుసార్లు నియోజకవర్గ ప్రజలు పట్టం కడితే గ్రామాల్లో అడుగడుగునా త్రాగునీటి సమస్యలు కనబడుతున్నాయంటే ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు వైపు ఈ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని ఇక్కడ జరిగేటటువంటి ఎన్నిక కోవూరు లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ కోవూరు ప్రజలు షర్మిల కు ఘనంగా స్వాగతం పలికి సభను విజయవంతం చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అంత విశేష స్పందన వచ్చిందని రాష్ట్ర మొత్తం ఆనందంగా ఉందన్నారు. ఇండియా కూటమి ద్వారా అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో నాసిరకమైన మద్యాన్ని అమ్మి అక్కా చెల్లెమ్మ మెడలో తాళిబొట్లు తెగిపోతున్న కూడా సంక్షేమాన్ని అందిస్తున్నామంటే మళ్ళీ మనం వైఎస్ఆర్సిపి కి ఓటు వేయాలా ఒకసారి ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్, జాన్ బాషా ఖాదర్ మస్తాన్ సిపిఎం పార్టీ నాయకులు శ్రీనివాసులు మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## చైర్‌పర్సన్‌పై కులంపేరుతో సంబోధించినవారిపై చర్యలు తీసుకోవాలి

### -ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

### -ఎస్టీసంఘ రాష్ట్ర అధ్యక్షుడు"పోట్లూరి"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మపై కులంపేరుతో సంబోధించి కించపరిచేవిధంగా మాట్లాడిన మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీకేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని పద్మభూషణ్ వెన్నెలకంటి రాఘవయ్య మెమోరియల్ గిరిజనసేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇటీవల వెంకటరమణమ్మపై రాజమోహన్‌రెడ్డి కులంపేరుతో వ్యాఖ్యానించిన విషయం, ఈవిషయమై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడం తెల్సిందే. మంగళవారం పోట్లూరి శ్రీనివాసులు ఆత్మకూరుకు విచ్చేసి వెంకటరమణమ్మను పరామర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకటరమణమ్మకు వైసిపిలో తగిన గౌరవం దక్కనందున పార్టీమారితే గిరిజన మహిళ వెంకటరమణమ్మ కులంపేరుతో విమర్శించి ఆమె నెత్తిన చరూపాయిపెడితే ఐదుపైసల విలువకూడా చేయదంటూ వ్యాఖ్యానించారని, ఒక గిరిజనమహిళా ప్రజాప్రతినిధిని అవమానకరంగా మాట్లాడడం, కులంపేరుతో మాట్లాడడం అత్యంత దారుణమని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పోలీసులు వారితో కుమ్మక్కయ్యారని విమర్శించారు. వెంటనే వెంకటరమణమ్మ ఫిర్యాదుతో రాజమోహన్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటికేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తూతూమంత్రపు కేసుపెడితే ఎన్నికలనంతరం తమ సంఘాల ఆధ్వర్యంలో మర్రిపాడులో ధర్నా, ఆమరణదీక్షలకు సిద్ధమవుతామని శ్రీనివాసులు హెచ్చరించారు. చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్‌తో తాను మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యానని, వైసిపిలో తనకు తగిన గౌరవంలేక, ఎవరూ తనను లెక్కచేయని పరిస్థితిలో తెలుగుదేశంలో చేరానని, మాజీ ఎంపి తనను కులంపేరుతో విమర్శలు చేయడం గిరిజనజాతినే అవమానించినట్లేనని పేర్కొన్నారు. తనను పరామర్శించి తనకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన నాయకులు శ్రీనివాసులు తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో వెన్నెలకంటిరాఘవయ్యమెమోరియల్ గిరిజనసేవాసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాలిక సంజావమ్మ, కార్యదర్శి పోట్లూరి సురేఖ; స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గంధళ్ళవేణు, గిరిజన నాయకురాలు చంద్రపాటి మంగమ్మ,పలువురు గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జనప్రభంజనంగా "ఆనం" ఎన్నికల ప్రచారం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరులో మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలో గ్రామగ్రామాన,వాడవాడలా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా జనప్రభంజనంగా సాగుతోంది. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విరివిగా పాల్గొంటూ సందడేసందడిగా సాగుతోంది. ఈ ప్రచార కార్యక్రమాలకు ప్రజలనుండి అనూహ్యస్పందన లభిస్తోంది. రాష్ట్రంలో దుష్టపాలనను అంతమొందించేలా, విధ్వంసకరపాలనకు చరమగీతం పాడేలా, అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా భావించే, అన్నివర్గాల సంక్షేమంకోసం అనేకానేక పథకాలను గతంలో అమలుచేయడంతోపాటు ఈదపా అనేక ప్రజాప్రయోజనకర హామీలిచ్చిన చంద్రబాబునాయుడు పాలన వచ్చేలా అందరూ ఆశీర్వదించాలని, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను అందరూ ఆశీర్వదించి ఆదరించి ఈఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులుగా సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని రామనారాయణరెడ్డి ప్రజలను కోరుతూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లభ్యర్థిస్తున్నారు. ఆయనకు నియోజకవర్గంలో నియోజకవర్గ,మండల,గ్రామాల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు అనేకమంది మద్ధతుగా తెలుగుదేశంలో చేరి ఆయన విజయం కోసం పట్టుదలగా కృషిచేస్తున్నారు. రాష్ట్రంలో దుర్మార్గంగా సాగిన జగన్ ట్రబుల్‌ఇంజన్ పాలనకు చరమగీతం పాడాలని, ఐక్యకూటమి ఆధ్వర్యంలో డబుల్‌పాలనను స్వాగతించాలని రామనారాయణరెడ్డి ప్రజలను కోరుతున్నారు. రాష్ట్రంలో అవినీతి, విధ్వంసకర, దౌర్జన్యాలతోకూడిన, మాఫియాల రాజ్యంగా, ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేకంగా సాగుతున్న వైసిపి పాలనకు ఈ ఎన్నికల్లో స్వస్థిపలికేలా గట్టి గుణపాఠం చెప్పాలని ఆనం పిలుపునిస్తూ తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్నారు. ఆయన గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో చేసిన అనూహ్య అభివృద్ధితో ప్రజల్లో విశేషాదరణ లభిస్తోంది.

### లుంబిని ఫౌండేషన్ నూతన స్థాపన



**చేజర్ల, మేజర్ న్యూస్:** నూతనంగా లుంబిని ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఫౌండర్ బచ్చల ప్రసాద్ చౌదరి మంగళవారం చేజర్ల మండలం కాకివాయి గ్రామంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. మొదటగా తన స్వగ్రామమైన కాకివాయి గ్రామంలోని ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి లుంబిని ఫౌండేషన్ సంబంధిత పత్రాలను స్వామి ఎదుట ఉంచి ఆశీర్వాదం తీసుకున్నారు. . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొమ్మి సుబ్బానాయుడు, స్వర్ణ రామచంద్రయ్య, వడ్లమూడి తిరుపతి, వడ్లమూడి భాస్కర్ మరియు ఫౌండేషన్ సభ్యులు దూడల సుధీర్ మరియు గ్రామస్తులు ఉన్నారు.

### సోమశిల జనసైనికులు వైసీపీలోకి చేరిక



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగర మండలం సోమశిల కు చెందిన 30 మంది జనసేన యువత ఊరి బిండి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. జనసేన పార్టీ యువతకు వైసిపి పార్టీ కండువా వేసి ప్రభాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ప్రభాకర్ రెడ్డి యువతను కోరారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, గుండు బోయిన వెంకటరమణ, బట్టి రెడ్డి పోలిరెడ్డి, షేక్ కాలేశా, షేక్ రెహమాన్, గంగయ్య, గుండు బోయిన కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### మేమున్నాం... నిర్భీతితో ఓటేయండి -సోమశిల ఎస్సై వి. సుబ్బారావు



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** బెదిరింపులకు, ప్రలోభాలకు లోను కాకుండా నిర్భీతితో ఓటు హక్కు వినియోగించుకోవాలని సోమశిల ఎస్సై వి. సుబ్బారావు అన్నారు. అనంతసాగరం మండలం పాతాళపల్లి, గోవిందం పల్లి, మంగుపల్లి గ్రామాలలో కేంద్ర బలగాల సిబ్బందితో ఎస్సై సుబ్బారావు కవాతు నిర్వహించారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని మేమున్నాం అంటూ భరోసా ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నామని అన్నారు.

### టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులైన ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం మండలంలోని కొండమీద కొండూరు గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలు నిర్వహించారు టిడిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చుకోవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చుంచుల రెడ్డి జనరల్ సెక్రెటరీ పెంట్యాల వెంకటేశ్వర్లు నాయుడు కిసాన్ మోర్చా నాయకులు కప్పవరపు వెంకటేశ్వర్లు రెడ్డి నీలం వీరబ్రహ్మం పి రాజశేఖర్ రెడ్డి గ్రామ నాయకులు వడ్లమూడి రవి తదితరులు పాల్గొన్నారు

### వేణుంబాక, మేకపాటిలను గెలిపించండి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి నిమరియు నెల్లూరు పార్లమెంటు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా వేణుబాక విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ నాయకులు కోరారు.ఆత్మకూరు పట్టణంలోని 1వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పీటీసీ సభ్యులు...వైసీపీ నాయకులు,ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు,కో ఆర్డినేటర్...డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి గారు, కౌన్సిలర్ రాజశేఖర్, వైసిపి నాయకులు... ఏటూరు సుధాకర్ రెడ్డి, హజరత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్ రెడ్డి, బ్రహ్మనాయుడు, నాగరాజు, శ్రీని వాసులు, వెంకట కృష్ణారెడ్డి, పెంచలయ్య, తదితరులు ప్రజలకు కరపత్రాలు అందజేసి వైసీపీ అభ్యర్థులని గెలిపించాలని కోరారు.

### నెల్లూరుపాలెంలో టిడిపి నేతల ప్రచారం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు నెల్లూరు పాలెం 23వ వార్డు ముస్లిం కాలనీలో బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంచుతూ పథకాల గురించి వివరిస్తూ గడపగడపకు తిరిగి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేయడం జరిగినది

ఈ కార్యక్రమం లో టిడిపి నాయకుడు చెరుకూరు శివప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఇన్చార్జి వెంకటేశ్వర్లు నాయుడు తెలుగు యువత మాజీ అధ్యక్షుడు చెరుకూరు తిరుపతి నాయుడు టిడిపి కమిటీ మెంబర్లు చెరుకూరు నరేష్ మాదాల వెంకటేశ్వర్లు చెరుకూరు సురేష్ మాదాల చంద్ర మాదాల వెంకీ చెరుకూరు శ్రీనివాసులు నాయుడు బిఎల్ఎ చెరుకూరు తిరుపతి నాయుడు ముస్లిం కాలనీ టిడిపి కార్యకర్తలు షేక్ రషీద్ షేక్ మున్న షేక్ బాబు పెంచలయ్య వెంకటేశ్వర్లు మరియు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో ముమ్మరగా టిడిపి ప్రచారం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీలోని 20వ వార్డు నందు మంగళవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.20వ వార్డు 140 బూత్ ఇన్ ఛార్జ్ పల్లవోలు జయకర్ ఆద్వార్యం లో . కమతం భాస్కర్ మరియు టిడిపి కార్యకర్తలు నందవరం పెద్దబాబు, పల్లవులు జనార్దన్ పల్లవోలు ఏకుణ్య లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గారికి అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



ఆత్మకూరు నియోజకవర్గంలోని సంఘం మండలం గాంధీ గిరిజన సంఘం లో మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనం రంగ మయూర్ రెడ్డి

# ఉదయగిరి నియోజకవర్గం

## పేదలు మైనార్టీ పక్షపాతి జగన్.



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం టింకర్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలో ఆటోనగర్ లోవైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు వైసీపీ ప్రచారం జోరు అందుకుంది ఈ కార్యక్రమంలో బాబు అహ్మద్ జానీ సుభాని అండి ఖాజావలి తదితరులు పాల్గొన్నారు

## పలువురు వైసీపీలో చేరిక



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ మాసాయిపేట గ్రామానికి చెందిన కోమర్ల వెంకటేశ్వర్లు గెట్టిపోయిన వెంకటయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి వారికి పార్టీ కండువులు కప్పి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి జగనని జగన్కు వెనుకబడిన వర్గాలు అండగా నిలవాలని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు

## మూడవరోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 530

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మూడవరోజు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంగళవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు530 నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం2336 కాగా ఇంతవరకు2207 ఓట్లు నమోదు అయినాయి అన్నారు. ప్రత్యామ్నాయంగా ఆర్ ఓ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రం వద్ద 64 ఓట్లు పోలైనాయన్నారు.

## ప్రపంచ ఆస్తమా దినోత్సవం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలో ని మాశిలామణి హాస్పిటల్ నందు ప్రపంచ ఆస్తమా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రోగులకు అస్తమా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ఆస్తమా అనేది అంటువ్యాధికాదని అది ఎలర్జీ వలన వస్తుందని ఆయన తెలిపారు. ఇది వంశపారపరంగా వస్తుందని తెలిపారు. అలాగే శీతలపానియాలకి డస్ట్ పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. దీని తీవ్రతను బట్టి సంబంధించిన డాక్టర్లను కలిసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ ప్రశాంత్ ఉన్నారు

# కేక పుట్టించిన చిన్న క్రాక..!

### పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమానికి విశేష స్పందన..!

### ఓటు వేసే బాధ్యత మీది రోడ్డు వేసే బాధ్యత నాది ..వేమిరెడ్డి..!

### ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏమిటో చూపిస్తా.. కాకర్ల..!



**జలదంకి, మేజర్ న్యూస్ :-**సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తలపెట్టిన పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమానికి చిన్నక్రాక ప్రజలు కేక పుట్టించారు. ప్రచార రథం పై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, చేవూరు జనర్దన్ రెడ్డి లకి భారీఎత్తున ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ, పూల వర్షం కురిపిస్తూ, బ్యాండ్ మేళం కర్పూర హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి రోడ్డు వేసే బాధ్యత నేను తీసుకుంటాను అంటూ, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మీ గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి టీడీపీ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇల్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్ ను ఇవ్వనున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం పైనే ఎమ్మెల్యే కు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ముందుగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. 50 గడపలు ఉన్న ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఉదయగిరిఅంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీ లకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. గెలవకమునుపే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలాగ ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ అనే నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ లు అధ్యక్ష రాజకీయాల్లోకి రావడం ఇదే మొదటిసారి అని వారు రాజకీయాల్లోకి రాక మునుపు నుండి ప్రజాసేవకు అంకితమైన సేవకులు అన్నారు. నాపై నమ్మకం ఉంచి వారిద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నా హయాంలో ఈ గ్రామానికి ఎంతో చేశానని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యలమందా రెడ్డి శివ కుమార్ రెడ్డి గుండు ప్రభాకర్ బత్తిన మనోహర్ కామేశ్వర్ రెడ్డి మట్టపు కొండలరావు ముక్కు మల్లికార్జునరావు జ్యోతి తిరుపాలు ఒట్టి కాలు గిరి ముక్కుజయరామయ్య.నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నారా రోహిత్ కి బ్రహ్మరథం పట్టిన జలదంకి ప్రజలు

### ఓటు వేసే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది వేమిరెడ్డి

### ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏమిటో చూపిస్తా కాకర్ల



**జలదంకి, మేజర్ న్యూస్ :-** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని నారా రోహిత్ పిలుపునిచ్చారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జలదంకి వచ్చిన నారా రోహిత్ కి జలదంకి మండల ప్రజలు కేక పుట్టించారు. ప్రచార రథం పై నారా రోహిత్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, చేవూరు జనర్దన్ రెడ్డి లకి భారీఎత్తున ఘన స్వాగతం పలికారు. చిన్నక్రాక, జలదంకి గ్రామంలో జరిగిన ప్రచార యాత్రలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ, పూల వర్షం కురిపిస్తూ, బ్యాండ్ మేళం కర్పూర హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి జలదంకి మండలాన్ని అభివృద్ధి చేసి బాధ్యత నేను తీసుకుంటాను అంటూ, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మీ గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గెలవకమునుపే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలాగ ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ లు అధ్యక్ష రాజకీయాల్లోకి రావడం ఇదే మొదటిసారి అని వారు రాజకీయాల్లోకి రాక మునుపు నుండి ప్రజాసేవకు అంకితమైన సేవకులు అన్నారు. నాపై నమ్మకం ఉంచి వారిద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నా హయాంలో ఈ గ్రామానికి ఎంతో చేశానని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కోరపాటి మాలకొండ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, కర్తం రాజశేఖర్ రెడ్డి, కురపాటి సుధాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఇస్కా కరుణాకర్ రెడ్డి, ఏగురు రఘు, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, సురే చిన్న తిరుపాల్ రెడ్డి, చిన్నక్రాక ఎంపీటీసీ యలమందా రెడ్డి శివ కుమార్ రెడ్డి గుండు ప్రభాకర్ బత్తిన మనోహర్ కామేశ్వర్ రెడ్డి మట్టపు కొండలరావు, నిమ్మలపల్లి రామచైతన్య, తోట మురళి నాయుడు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు-కాకర్ల సురేఖ



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా ఉంటుందని కాకర్ల సురేఖ తెలిపారు మంగళవారం ఆమె మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు మండల దేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం గావించారు ముందుగా కార్యకర్తలు పూల వర్షంతో ముంచేత్తారు ఈ సందర్భంగా ఆమె మండల తెలుగుదేశం నాయకులతో కలిసి గడపగడపకు దర్శించి ఓటర్లను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి కాకర్ల సురేష్ ను అదేవిధంగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి శా య శక్తుల కృషి చేయగల వ్యక్తి కాకర్ల సురేష్ అని అన్నారు ఆయన గెలుపు అభివృద్ధికి మలుపు అవుతుందన్నారుఎమ్మెల్యేగా గెలుపొందినట్లయితే ప్రభుత్వ సహాయంతో ఈ ప్రాంత వాసులు కు అవసరమైన తాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్ల శ్రీనివాసులు యాదవ్ కోడూరు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి ఇనగనూరి మోహన్ రెడ్డి గురజాల వెంకటరమణయ్య చిట్నేని వెంకటేశ్వర్లు చేబ్రోలు వసంతరావు గోసు మహేష్ మునగంటి తిరుపతి ఆచారి షేక్ అబ్దుల్ నబీ భయపరెడ్డి కేశవుల రెడ్డి చల్ల మాల్యాద్రి యాదవ్ షేక్ బాదుల్లా కొండపల్లి వెంకటేశ్వర నాయుడు జూపల్లి మాధవ శివ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు

# కావలి నియోజకవర్గం

## ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం.



**బోగోలు మేజర్ న్యూస్:–** బిట్రగుంట రైల్వే ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో బి,ఎమ్,ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. స్టార్ట్ కోచ్ నవీద్ పర్యవేక్షణలో నెల రోజులు ఈ ఫుట్బాల్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 40 మంది చిన్నారులు ఈ క్యాంపులో శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ సీనియర్ క్రీడాకారుడు ఎస్కే ఫయాజ్ భాయ్, నైనల్,ఎస్దా నీ బాయ్ నూరుల్లా పాల్గొన్నారు.

## కలికి ఆధ్వర్యంలో 27వ వార్డులో ముమ్మరంగా ప్రచారం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ 27 వార్డులో మంగళవారం వైసిపి వార్డు ఇంచార్జ్ కలికి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాన్ని ఉమ్మరంగా సాగించారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. సంక్షేమ పథకాలు అందాలంటే మరల వైఎస్సార్సీపీ పార్టీని గెలిపించాలని, అలాగే రాబోయే రోజుల్లో జగన్ మరల ముఖ్యమంత్రి అయితే ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తారని ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వార్డు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో 23వ వార్డులో ఇంటింటి ప్రచారం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన రవిచంద్ర ఆధ్వర్యంలో 23 వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, మల్లికార్జున, వెంకట్రెడ్డి, వర్తినేని వెంకటేశ్వర్లు, అంబటి కిషోర్, అప్పల కళ్యాణ చక్రవర్తి, లెక్కలమురళి , శీను సోమిశెట్టి బ్రహ్మయ్య, సందీప్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగసముద్రం పంచాయతీ ఐతం పాడు నుండి 30 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక.



**దగదర్తి మేజర్ న్యూస్:–** దగదర్తి మండలం రంగసముద్రం పంచాయతీ ఐతంపాడు కొత్తూరు నుండి 30 వైసీపీ కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు..ఐతంపాడు కొత్తూరు లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో యర్రబల్లి మురళి, హాజరత్తయ్య, మస్తానయ్య, కలుపూరి నాగరాజు, ఫకీరయ్య, పోట్లూరి చిన్నబ్బయ్య, పోట్లూరి శీనయ్య, తదితర 30 వైసీపీ కుటుంబాల వారు టీడీపీ లో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

## తెలుగుదేశం పార్టీ తరపున విస్తృత ప్రచారాన్ని నిర్వహించిన తిరువీధి ప్రసాద్ బృందం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 20వ వార్డు లో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాదు మరియు వారి బృందం ప్రచారంలో ఒక అడుగు ముందుకు వేసి ప్రతి గృహానికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. మరియు కరపత్రాలు పంపిణీ చేసి వార్డు ప్రజలతో మమేకమవుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తిరువీధిప్రసాదు మాట్లాడుతూ, రాష్ట్రంలో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అదేవిధంగా కావలి నియోజకవర్గం ప్రజలు కూడా ప్రజలు కూడా మార్పులు కోరుకుంటున్నారని వారు తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు, ప్రజలకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని ఈ ప్రచారంలో తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించేందుకు సముఖంగా ఉన్నారని, వారి మనోభావాలను బట్టి తెలుస్తుందని తెలిపారు. అలాగే కావలి




నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రార్ధించారు. రామరాజ్యం రావాలన్న యువతకు ఉద్యోగాలు రావాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుకల కన్నెమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ప్రముఖ న్యాయవాది రెడ్ క్రాస్ మెంబర్ ఐ సాయిప్రసాద్ వారి తల్లి ఇసుకల కన్నెమ్మ 18వ వర్ధంతి సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ, నా తల్లి కన్నమ్మ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జ్ఞాపకార్ధంగా పేద ప్రజలకు అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామని అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, మధ్య వయసువారు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని మధ్యాహ్న సమయంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, బయటికి వెళ్లినప్పుడు వచ్చినప్పుడు శు భ్రంగా వాళ్ళు చేతులు కడుక్కొని పరిశుభ్రమైన ఆహారం తీసుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అవసరం అయితే బయటికి వెళ్లాలని బయట తిరగకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్, కే. చంద్రశేఖర్రెడ్డి, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేస్తున్న తట్టపర్తి దేవి



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని తటవర్తి దేవి 29వ వార్డులో తన బృందంతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గృహానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పథకాల గురించి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ప్రజలు మార్పులు కోరుతున్నారని తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తమ దీమాని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత బిట్రగుంట ఉప సర్పంచ్ వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిక.

## బోగోలు లో కొనసాగుతున్న చేరికల పర్వం.

## మెజారిటీ దిశగా తెలుగు తమ్ముళ్ల కృషి



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం పాత బిట్రగుంట కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పాత బిట్రగుంట ఉప సర్పంచ్ వాకా ప్రభాకర్ రెడ్డి, వైసీపీ ముఖ్య నేత వాకా శివశంకర్ రెడ్డి, తదితరులు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్,డి,ఏ కూటమి కావలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సమచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. బోగోలు టీడీపీ లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి.బోగోలు లో రికార్డు మెజారిటీ దిశగా తెలుగు తమ్ముళ్లు కృషి చేస్తున్నారు.

## కావలి ప్రజలు నా కుటుంబ సభ్యులు.

### నా కుటుంబాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుంటా..

### కావలిలో దోపీడీదారులు, దొంగలని తరిమికొడుదాం.

### పసుపులేటి సుదాకర్ పిలుపు.

### దగదర్తి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పసుపులేటి.

### అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు.





**దగదర్తి మేజర్ న్యూస్:–** కావలి నియోజకవర్గ ప్రజలంతా తన కుటుంబ సభ్యులేనని, తన కుటుంబ సభ్యులందరినీ అన్ని విధాల ఆదుకుంటానని, నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్. ఎన్నికల ప్రచారంలో భాగంగా దగదర్తి మండలం ఉలవపాల, అనంతవరం, లయన్స్ నగర్, నారాయణపురం, సున్నపు బట్టి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా పసుపులేటి సుధాకర్ ని గెలిపించుకు తీరుతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎలాంటి పదవి లేకపోయినా నియోజకవర్గంలో సొంత నిధులతో పసుపులేటి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు తమకంతా గుర్తున్నాయని, కచ్చితంగా పసుపులేటిని గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలు గంటాపదంగా వెల్లడించారు....ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణ చాలా సంతోషంగా ఉందన్నారు. అనేక సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని సొంత నిధులతో అభివృద్ధి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కావలిలో ఇద్దరు రెడ్లు దోపిడీలు, దౌర్జన్యాలు చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలంతా ఆ ఇద్దరు రెడ్లను అత్యంత త్వరలో వచ్చే ఎన్నికల రోజు తరిమికొట్టబోతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లోకి వెళ్తే ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామని వెల్లడించారు పసుపులేటి సుధాకర్.

# సర్వేపల్లి నియోజకవర్గం

## కృష్ణపట్నంలో సోమిరెడ్డికి బ్రహ్మరథం ఎన్నికల ప్రచారంలో అడుగడుగున కర్పూర హారతులు, పూల వర్షం.

**ముత్తుకూరు మే 7 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం ఆయన స్థానికంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గోపాలపురం సెంటర్ నుండి కృష్ణపట్నం గ్రామం మీదుగా అన్ని మత్స్యకార గ్రామాలతో పాటు అన్ని వీధుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మీయ స్వాగతం పలికి అభిమానం చాటుకున్నారు. అనంతరం మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు యేకొల్లు కోదండ రామయ్య, పగడాల సతీష్, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, పార్టీ నాయకులు మామిడాల శ్రీనివాసులు, పసుపులేటి గోవిందయ్య, పెద్దపాలెం సుబ్బయ్య, శ్రీధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ జరగాలంటే... కూటమి రావాలి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరగాలంటే కూటమితో ఉన్న సంకీర్ణ ప్రభుత్వమే రావాలని ఆత్మకూరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇన్చార్జి బొద్దుకూరు మహేష్ మాదిగ అన్నారు. అనంతసాగర మండలం గౌరవరం, సంజీవ నగర్, అనంతసాగరం ఎస్సీ కాలనీ నందు ఎన్డీఏ ఓటమికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోలూరు శ్రీను, మర్రిపాడు అధ్యక్షుడు నల్లిపోగు అంకయ్య, ఎం ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ, మంద నరేంద్ర, పెనగలూరి చిన్న, కె.పి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరలా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తెచ్చుకుందాం.... మడపల్లి, బోడిపాడు గ్రామాల్లో ఇంటింటా ప్రచారంలో మేకపాటి శ్రీ కీర్తిరెడ్డి.



**చేజర్ల, మేజర్ న్యూస్:** పేదల ప్రభుత్వంగా ఐదు సంవత్సరాలు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని రెండవసారి తెచ్చుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి భార్య మేకపాటి శ్రీ కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయ్ సాయి రెడ్డి లకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె మంగళవారం సాయంత్రం చేజర్ల మండలం, మడపల్లి, బోడిపాడు గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలిపారి కార్యక్రమంలో ఆమె వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు. పార్లమెంటరీ అధికారి ప్రతినిధి పూనూరు రామ మనోహర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మాలకొండ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ, పల్లంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మండల యూత్ వింగ్ నాయకులు ఆంధ్ర వెంకటరెడ్డి,ఎంపీటీసీ భారతి,యువనాయకులు తూమాటి వంశీకృష్ణారెడ్డి, బోయిళ్ళ మాలకొండ రెడ్డి, సుందర్ రామిరెడ్డి, వెంకటరత్నం నాయుడు, పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే 4 వేల పెన్షన్..



**పొదలకూరు మేజర్ న్యూస్..** టిడిపి అధికారంలోకి వస్తే 4 వేల రూపాయలు పెన్షన్ అందిస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి ,సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లి, దేగపూడి గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కలిసి మేనిఫెస్టో విడుదల చేసిందని తెలిపారు. ఈ మేనిఫెస్టోలో పెన్షన్ పెంచడమే కాకుండా, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఆడపడుచులకు జిల్లాలో బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. కండలేరు ఎడమ గట్టు కాలువకు తాను ఓడిపోయినప్పటికీ.. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను తీసుకొచ్చి శంకుస్థాపన చేయించానని ..ఇందుకోసం 63 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. అరాచక ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు టిడిపితో పొత్తు పెట్టుకున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పాడని గుర్తు చేశారు. టిడిపి జనసేన, బిజెపి కలిసింది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకేనని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రన్న బీమా, పెళ్ళికానుక, సంక్రాంతి కానుకలను నిలిపివేశాడని విమర్శించారు. ప్రజలందరి ఆశీర్వాదం తో తాను గెలుస్తున్నానని, మళ్ళీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ పాలన లో మత్స్యకారులు అభివృద్ధి.

## సర్పంచ్ భక్తాని కనకయ్య.



**ముత్తుకూరు మే 7( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మత్స్యకారులు అభివృద్ధి, సంక్షేమం దిశగా ఉన్నారని నేలటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం నేలటూరు పాలెం లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. స్థానిక పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ నాయకులు సీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి , ఈపూరు కోటారెడ్డి, ఈపూరు గిరిధర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, స్థానిక పార్టీ కార్యకర్తలు మౌలాలి, రామకృష్ణ ,మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి సర్పంచ్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈవీఎం లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు ఏ విధంగా వేయాలి అనే విషయాన్ని ఓటర్లకు స్పష్టంగా తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణిగోవర్ధన్ రెడ్డి , ఎంపీ గురుమూర్తి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ కోరారు. ఈ ప్రచారానికి విశేషంగా స్పందన లభించింది. ఐదు సంవత్సరాల కాకాణి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి నివేదికను కరపత్రం రూపంలో తెలియజేశారు. ఈ ప్రచారాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. సంక్షేమ పథకాలు తమ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి..



## మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** అభివృద్ధి సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయని రాష్ట్ర మంత్రి కాకానీ గోవర్ధన్ రెడ్డి అన్నారు పొదలకూరు మండలం అయ్యగారి పాలెం చాటగుట్ల మరుపూరు గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయ్యగారి పాలెం వైసీపీ నాయకులు గజ మాలతో అడుగడుగునా పోలవరం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలెం లో ఏమి చేశాడు జగన్ పాణంలో ఏం చేశాడో వేరేది చూసుకోవాలన్నారు వైసిపి పనుల్లో అభివృద్ధి సంక్షేపం పోటీపడిందన్నారు అభివృద్ధి సంక్షేమ పథకాల ఎన్నికల్లో గెలిపిస్తాయని కష్టకాలంలో ఆదుకోని సోమిరెడ్డి ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు అడిగేందుకు వస్తారని ఆయన అన్నారు సోమిరెడ్డిని జనం నెంబర్ అన్నారు గతంలో ఏమాత్రం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయని చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ప్రజల బాలు కలగడం దూరంగా ఉందన్నారు అనేక పొత్తులతో ఎన్నికలకు వస్తున్న బిజెపి టిడిపి టిడిపి జనసేన పార్టీలను మట్టి కల్పించాలన్నారు 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో అవినీతి రాక్షస పాలన సాగిందన్నారు రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నిలువునా దోచుకున్నారన్నారు ఇలాంటి నమ్మకద్రోహం కి మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నెట్టేటము చేస్తాడు నాలుగు దపాలుగా ప్రజలు తిరస్కారణకు గురై బజారున మంత్రి పదవి చేపట్టిన సోమిరెడ్డి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అనేక అవినీతి అక్రమాలతో కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకి మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈవీఎం లలో పార్లమెంట్, అసెంబ్లీ ,రెండింటికి ఒకటో నెంబర్ కేటాయించబడినది. మొదటిది పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తికి రెండవది అసెంబ్లీకి నాకు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# మండలంలో వైసీపీ ముమ్మర ప్రచారం





**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలంలోని పేదూరు, చింతోపు పంచాయతీలలోవైసిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపకు గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డి పేదూరు పంచాయతీకి సంబంధించి సుమారు నాలుగు కోట్ల అభివృద్ధి పనులు సిమెంట్ రోడ్లు, డి బి టి ద్వారా సుమారు 16 కోట్ల 75 లక్షలు విలువైన పథకాలు అందించారని, వాలంటీర్లు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు. మూడోసారి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చింతపు పంచాయతీకి సంబంధించి పెద్ద హరిజనవాడ, గందళ్ళ పాలెం, తూముల మిట్ట ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.చింతోపులో కాకాని గోవర్ధన్ రెడ్డి సుమారు కోటి 50 లక్షల విలువైన పనులు చేయించారని సీసీ రోడ్లు, స్మశానానికి ప్రహరీ గోడ, స్మశానంలో బోర్లు, మినరల్ వాటర్ ప్లాంట్ పలు అభివృద్ధి పనులు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని గోవర్ధన్ రెడ్డి శాసనసభ్యులుగా గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డి, తిక్కవరపు, సనత్ కుమార్ రెడ్డి, చింతోపు సర్పంచ్ లేబూరు మల్లికార్జున,లేబూరు బాలాజీ,అల్లాబక్షు, బొచ్చు సుబ్రహ్మణ్యం, బద్వేలు భాస్కర్, పోసిన వెంకటరమణయ్య, వంశి, ఉప్పల శివ, కోరికల మురళి, షేక్ రఫీ, కందిపాటి రవి, సాదేపల్లి ఉదయ్, లేబూరు మహేష్, జగన్నాటి వీరరాఘవయ్య,ఎండ్లూరి ఏడుకొండలు,జగన్నాటి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ ఇనుకుంట సుధాకర్,జగన్నాటి మస్తానయ్య,పాశం శివకుమార్,తుపాకుల చిన్న, ఈసం శీనయ్య,గుండాబత్తిన వెంకటేశ్వర్లు, పసుపులేటి శీనయ్య,మేరిగ మణి,పసుపులేటి శ్రీకాంత్, పాశం బుజ్జయ్య,తమ్మిరెడ్డి కృష్ణ, తమ్మిరెడ్డి మమత తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రాజు కు ఓటు వేయండి-సంజయ్



నెల్లూరు (మేజర్ న్యూస్) మే 13 న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కే సంజయ్ కుమార్ ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి సూచన మేరకు పెన్నా బ్రిడ్జి డౌన్లో మరియు రంగనాయకులపేట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం లో భాగంగా ప్రతి గృహాన్ని సందర్శించి వారి బాగోవులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. గతంలో కొప్పుల రాజు ప్రజా కలెక్టర్గా నెల్లూరు జిల్లా ప్రజల మన్ననలు అందుకున్నారని నేడు ప్రజానాయకుడిగా నెల్లూరు ప్రజలకు సేవ అందించుటకు ముందుకు వచ్చారని, ప్రతి ఒక్కరూ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల రాజుని తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంచ న్యాయ అమల్లోకి వస్తుందని, ప్రతి పేద మహిళలకు నెలకు 8333/-లబ్ధి చేకూరుతుందని, ఉపాధి హామీ కింద రోజుకు 400/-అమల్లోకి వస్తుందని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా యువతకు ఉపాధి అందించేందుకు కొప్పుల రాజు నిరంతరం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా మిత్రపక్షం సిపిఎం మూలం రమేష్ ను కూడా తమ ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ సయ్యద్ రఫీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య కుమార్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి




నెల్లూరు (మేజర్ న్యూస్)భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు వై సత్య కుమార్ పై భాస్కర్ నాయుడు చేసిన అసత్య ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి హెచ్చరించాడు. మంగళవారం నగరంలోని రామ్మూర్తి నగర్ లో ఉన్న జిల్లా బిజెపి కేంద్ర కార్యాలయంలో వంశీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్య కుమార్ బిజెపిలో అనేక పదవులను పొంది పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు అయినా ఏనాడు కూడా రూపాయాశించకుండా సామాన్యుడు వెళ్లిన అతనికి చేతనైన సహాయం చేసే వ్యక్తిని సత్యకుమార్ ని కొనియాడారు. గతంలో వెంకయ్య నాయుడు దగ్గర కూడా ఓఎస్డిగా కూడా పనిచేశాడని ఆ సమయంలో కూడా సత్యకుమార్ ఎలాంటి అవినీతికి పాల్పడిన దాఖలాలు లేవన్నారు. భాస్కర్ నాయుడు అనే వ్యక్తి బిజెపిలో సభ్యత్వం లేని వ్యక్తి అని అలాంటి వ్యక్తి సత్య కుమార్ పై దుష్ప్రచారాలు చేయడం సరికాదని హెచ్చరించాడు. డబ్బుల కోసం అవినీతి ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తామని తీవ్రంగా ఆయన హెచ్చరించారు. భాస్కర్ నాయుడు.. ధర్మవరంలో వై సత్య కుమార్ పై అనుచితంగా మాట్లాడడం సరికాదని తనని జాతీయ కార్యదర్శిగా నియమించారంటే ఆయన నిజాయితీ అర్థం అవుతుంది సత్య కుమార్ పై అసత్స ప్రచారం మంచిది కాదు.. ఈ కార్యక్రమంలో గడ్డం విజయకుమార్ యశ్వంత్ సింగ్ ఎర్రబోలు రాజేష్ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ , పరుశు రాం,కుమార్, ముక్కు రాధాకృష్ణ,గుత్తా అశోక్ నాయుడు, హర్ష, సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్ ,పిడుగు లోకేష్,నవీన్ లోకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

### అన్ని ఆర్వో కార్యాలయాల్లో ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు

### గత మూడురోజులుగా ఓటు వినియోగించుకున్న సుమారు 20వేల మంది ఓద్యోగులు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్




నెల్లూరు, (మేజర్ న్యూస్) భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులు కేటాయించబడి ఫామ్-12 ఇప్పటివరకు ఇవ్వని ఉద్యోగులు బుధవారం ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలు, ఇతర జిల్లాల వారి కోసం నెల్లూరుతో కలిపి జిల్లావ్యాప్తంగా 9 ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిందన్నారు. ఈ కేంద్రాల్లో గత మూడురోజుల పాటు సుమారు 20వేల మంది ఉద్యోగులు పోస్టల్బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. అయితే పలు కారణాలతో ఇప్పటివరకు ఫామ్-12 అందించని వారికి కూడా ఓటింగ్కు అవకాశం కల్పిస్తూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఆర్వో కార్యాలయల్లో బుధవారం ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల విధులు కేటాయించబడి ఫామ్-12 ఇప్పటివరకు అందించకపోయిన వారు పోస్టల్ బ్యాలెట్ ఓటును ఆర్వో కార్యాలయాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లో తప్పకుండా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# 50 ఏళ్లు నిండిన బి సి లకు పెన్షన్లు



### నారాయణ , వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించండి డాక్టర్ సింధూర

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అభ్యర్థి నారాయణ కుమార్తె పొంగురు సింధూర పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని స్థానిక 3వ డివిజన్ ప్రశాంతి నగర్,మైపాడు రోడ్డు,ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధూర మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బి సి లకు పెద్దపీట వేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.వారి సంక్షేమం కోసం రక్షణ నిధి 1,50,000,కోట్లు(బి సి సబ్ ప్లానింగ్)నిధులు మంజూరు చేస్తామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్,మత్స్యకారులకు వేట లేని సమయంలో20వేలు సహాయం,నాయి బ్రాహ్మణులకు,దోభి ఘాట్ల నిర్మాణం ,నెల్లూరు పట్టణాన్ని స్మార్ట్సిటీ గా చేయడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.ఇంకా ఆమె మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారనీ,ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రతి రోడ్డు గుంటలమయంగా వుండి వర్షాలు వస్తే ఎన్నో ఇబ్బందులు పడ్తుండేవారని ఆమె తెలిపారు.గత ఎన్నికల్లో నా తండ్రి నారాయణ గారు ఈ ప్రాంతంలో తిరిగినప్పుడు వీరి కష్టాలను స్వయంగా చూసి ఇక్కడ సిమెంట్ రోడ్లు,సైడ్,కాలువలు,అండర్గ్రౌండ్ డ్రైనేజీ వేయించారని ప్రజలు చెబుతుంటే నాకెంతో ఆనందంగా ఉందన్నారు.అలాగే తాను ఈ ప్రాంతానికి వస్తే ఐదేళ్ల తర్వాత వారి ఆడపడుచు వారింటికి వస్తున్నదన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నాకు ఘన స్వాగతం పలుకుతుండటం ఈ ప్రాంతానికి నాన్న చేసిన అభివృద్ధే నిదర్శనమన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మేనిఫెస్టో లో చెప్పిన విధంగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు. అధికారం చేపట్టకు ముందు వైసీపీ నాయకులు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన అనంతరం వారిని, (వాటిని )పట్టించుకోవడం మానేశారన్నారు.అందువల్లే ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని.. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలతో పని లేకుండా సామాజిక పింఛన్లు అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికీ అందగలవని,ఒక్క నెల ఓపిక పడితే మన ప్రభుత్వంలో అన్ని సమస్యలు తీరిపోతాయని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకురాలు ,మాజీ కార్పొరేటర్ పొత్తూరి శైలజ,స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

# గెలిచేది టిడిపినే...రానున్నది చంద్రబాబు ప్రభుత్వమే..





### సైకిల్ గుర్తుకు ఓటేయండి... నెల్లూరు అభివృద్ధికి తోడ్పడండి

### నెల్లూరు నగర అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె శరణి పొంగూరు

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)రాష్ట్రంలో రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకులు చంద్రబాబు, నారాయణాలేనని నెల్లూరు నగర అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె శరణి పొంగూరు అన్నారు. మంగళవారం సాయంత్రం 47వ డివిజన్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శరణి మీడియాతో మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ ప్రభుత్వంతో అన్ని రకాలుగా విసిగిపోయారన్నారు. 2014-19 కాలంలో నెల్లూరు నగరాన్ని ఎండ్ టు ఎండ్ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంతో అభివృద్ధి చేసింది నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలో నిరుపేదల కోసంఅత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన 47 వేల టిడ్కో ఇళ్లను ప్రజల కందించేందుకు సిద్ధం చేస్తే వైసిపి ప్రభుత్వం వాటిని మూలన పడేసారని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం మన మేనిఫెస్టోలో అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.

ముఖ్యంగా మహిళల సాధికారత కోసం నెల నెల 1500 ఆర్థిక చేయూత ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను తీసుకురానున్నారన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు సొంత ఆడపడుచుల ఆదరిస్తున్నారని మీరు ప్రచారానికి రావలసిన అవసరం లేదని మేము తెలుగుదేశం పార్టీకే ఓటేస్తామని చెబుతున్నారన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణ, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.